నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

మంగళవారం 4 జూలై 2023 | KAMAREDDY | పేజీలు : 12
TUESDAY, JULY 4, 2023 | | PAGES


త్వరలోనే మంత్రి కేటీఆర్ పర్యటన



ప్రారంభోత్సవానికి సిద్ధమైన కోనాపూర్ పాఠశాల

- ఈ నెలలోనే ఐటీ హబ్ ప్రారంభోత్సవం
- ఇతర అభివృద్ధి పనులకూ శ్రీకారం
- చకచకా ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం
- పూర్వీకుల గ్రామం కోనాపూర్‌కు వచ్చే అవకాశం

# రామన్న రాకకు వేళాయె..



రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ త్వరలోనే జిల్లాకు రానున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. నిజామాబాద్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఐటీ హబ్‌ను జూలైలో ప్రారంభించనున్నట్లు ఇటీవల కేటీఆరే స్వయంగా ప్రకటించారు. అలాగే, నిజామాబాద్ నగర పాలక సంస్థ నూతన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు, కామారెడ్డి జిల్లాలోనూ కేటీఆర్ టూర్ ఉండనున్నది. ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల్లో పర్యటన ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. తమ పూర్వీకుల గ్రామమైన కోనాపూర్‌ను కేటీఆర్ మరోసారి సందర్శించే అవకాశమున్నది. రామన్న రాక నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికేందుకు సమాయత్తమవుతున్నాయి.

– నిజామాబాద్, జూలై 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

3




ముస్తాబైన ఐటీ హబ్



చింతకుంటలో రివర్స్ పంపింగ్ సిస్టం నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న స్పీకర్ పోచారం

## ప్రతి గుంటకూ సాగునీరు

- రైతును తలెత్తుకునేలా చేసింది తెలంగాణ ప్రభుత్వం
- అధిక పింఛన్ ఇస్తున్నది మన రాష్ట్రంలోనే..
- సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి
- చింతకుంటలో రూ. 5 కోట్లతో రివర్స్ పంపింగ్ సిస్టం నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపన

- వివరాలు 8లో..

## రైతన్నల మురిపెం




- మధ్య పేజీల్లో..

రైతుబంధు అందడంతో అన్నదాతల హర్షం





గిరిజనులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే షకీల్

## పోడు రైతులకు పట్టాలు బీఆర్ఎస్ ఘనతే

- గత పాలకులు పోడు రైతులను పట్టించుకున్నదే లేదు..
- బోధన్ ఎమ్మెల్యే షకీల్
- పోడు పట్టాలు, ఇండ్ల స్థలాల పంపిణీ

8

## సకల వసతుల ఒడి.. సర్కారు బడి

ప్రభుత్వ పాఠశాల సరికొత్తగా ముస్తాబైంది. సకల వసతులతో కార్పొరేట్ స్కూళ్లను తలపిస్తున్నది. 'మన ఊరు–మన బడి'తో సర్కారు బడుల రూపురేఖలే మారిపోయాయి.

– ఆర్మూర్, జూన్ 3

-వివరాలు 5లో..




సుందరంగా మారిన మామిడిపల్లిలోని ప్రభుత్వ పాఠశాల